# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 5. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 6. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 7. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 10. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 11. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 12. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 14. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 16. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 17. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 18. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 19. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 20. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 21. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 24. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 25. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 26. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 27. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 80-00 | రు.70-00 |
| 28. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 29. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 30. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 31. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 32. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 33. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 34. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 35. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 60-00 | రు. 50-00 |
| 36. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 38. | కథావాహిని - 2011 | 21 మంది రచయితలు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 39. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 40. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | ... | రు. 400-00 | రు. 300-00 |
| 41. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 42. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 43. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 44. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | ... | రు. 200-00 | రు. 180-00 |
| 45. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | ... | రు. 70-00 | రు. 60-00 |
| 46. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |
| 47. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 48. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిస్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిస్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

ఇం.నెం. 1-9-286/2/P - (రింగురోడ్డు దగ్గర)

విద్యానగర్ :: హైదరాబాద్ - 500044

సంపుటి: 13
సంచిక : 1
ఏప్రిల్ : 2013

245

పేజీలు : 100
వెల :
₹ 25/-

# రచన ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : కవనశర్మగారి 'రామకాండం' :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన :: నన్ను ఆదుకున్నవారిని నేను మరిచిపోను - రంగనాయకమ్మ 11

## కథలు

ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి పొందిన కథ
మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్
- మంత్రవాది మహేశ్వర్ 48
బృందావనం
- దువ్వూరి సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్ 52
కథాప్రహేళిక కథ
క్రిసాలిస్
- 'వాసుదేవ్' 60
ఆహ్లాదకర కథ
స్టంటు సినిమా కథ
- జొన్నలగడ్డ రాజగోపాలరావు (వసుంధర) 68

## సీరియల్ రచనలు

బీనాదేవీయం - బీనాదేవి 27
సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 83
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 89
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## శీర్షికలు

ఉత్తర రచన 6
అమృతవర్షిణి - డా|| కె.వి.రమణ 7
పజిలింగ్ పజిల్ - 245
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
- వసుంధర 19

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు - 34

### వచ్చే సంచికలో .....

కవనశర్మ తాజా కథ : అవసర బంధాలు :: ప్రత్యేక రచన :: వసుంధర

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా





మార్కెటింగ్

పచిపాల మార్కెటింగ్

3-6-136/6, స్ట్రీట్ నెం. 17

హిమయత్‌నగర్,

హైదరాబాద్-29

ఫోన్ : 040 - 40077558

మొబైల్ : 9848630702

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***




ప్రతి మనిషికీ చిగురంత ఆశ ఉండడం సహజం!
ఆశ లేని మనిషి మనుగడ సాగించడం అసాధ్యం!
అదే సూత్రం ప్రకృతికీ వర్తిస్తుంది.
జనారణ్యాలలో పచ్చదనం నానాటికీ కరువై పోతున్నా ఏదో ఒక చిన్న చిరుదీపంలా ఆశ మిణుక్కు మిణుక్కు మంటూ ఉంటుంది.

ప్రకృతి ఆరాధకులు తమకున్నంత చిరు సౌకర్యంలో ఓ చిన్న మొక్కనైనా పెంచడానికి ప్రయత్నిస్తూ ఉంటారు.

అలా నాలుగు చిన్న మొక్కలు పెంచగలిగిన వారు ఈనాడు ఓ పెద్ద ఉద్యానవనం తమ ఇంట్లో ఉన్నంత అందమైన భావనతో ఆనందపడుతుంటారు.

గల్లీ నాయకుడు రాష్ట్ర నాయకుడు కావాలనుకోవడం...

రాష్ట్ర నాయకుడు కేంద్ర నాయకుడు కావాలనుకోవడం...

చిన్న వ్యాపారస్తుడు అతి పెద్ద వ్యాపారస్తుడుగా పెరిగి పోవాలనుకోవడం...

చిరుద్యోగి సి.ఇ.ఓ. కావాలనుకోవడం...

ఛోటా నటుడు సూపర్ స్టార్ కావాలనుకోవడం...

ఒక రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా రూపాంతరం చెందాలను కోవడం...

ఒక రాష్ట్రం ఒకే రాష్ట్రంగా ఉండాలనుకోవడం...

మేమోడిపోయినా పర్వాలేదు - ఎదుటి పార్టీ గెలవకుండా ఉంటే చాలనుకోవడం...

నాకు ఫలానా అవార్డు రాకపోయినా పర్వాలేదు కానీ ఎదుటి వాడికి మాత్రం రాకూడదనుకోవడం...

ఇవన్నీ చిరు ఆశలే! తరచి చూస్తే ఎంతెంత అంతరాలు గోచరిస్తాయో!

సగటు మనిషి ఆశ మాత్రం రోజులు సజావుగా, ప్రశాం తంగా గడిచిపోతుంటే చాలని...

శాయి **245**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



'అమృతవర్షిణి'లో 'చింత-చింతన'ల గూర్చి డా. కె.వి.రమణ చక్కని మేధోమథనం చేశారు. జీవనయానంలో చింతన సహజ మవ్వాలి అంటూ అమృతపు చినుకులు చిలికించారు.

చంద్రగారి కార్టూనులు 'రచన'కు ఒక పెద్ద అండ-దండ. ముఖ్యంగా రాజకీయాలపై వారు వేసే కార్టూనులు ఎంతో పరిణతి చెంది వుంటాయి.

వెంకట్రామయ్యగారి 'గురజాడ కథన కౌశలం' వలసిన వివరాలతోనూ, భావప్రకటనతోనూ, భాషా నైపుణ్యంతోనూ అందమైన రచనాహారంగా పత్రికకు అలంకారమయ్యింది.

ఒకరిరకొకరు అంతగా నిలబడి పరోపకారంలో ఆనందాన్ని వెతుక్కోవడం మానవోత్తమ ధర్మం... ఈ సత్యాన్ని అందంగా విజయలక్ష్మి 'సుఖాంతం'లో హృద్యంగా చెప్పారు.

*- డాక్టర్ శివభూషణం (కర్నూలు)*

మీ మార్చి '13 'రచన' అట్టమీది 'అలంకారం' అద్భుతః! ఠీవిగా, దర్పంగా 'విశ్వకవి ఠీవి'కి సారూప్యంగా కూర్చొన్న శ్రీ గురజాడ వారి చిత్రం శ్రీ బాపు చేతిలో రంగు హంగు రంగరింతతో క్రొత్త జీవాన్ని సంతరించుకుని సాక్షాత్కరించడం కన్నుల పండుగే! ఈ చిత్ర ప్రచురణకు మూలకారణమైన వ్యాసాన్ని వ్రాసిన శ్రీ డి. వెంకట్రామయ్యగారు, దీనిని ఉచితమని నిర్ణయించి ప్రచురించిన మీరు బహు అభినందనీయులు. శ్రీ బాపుగారికి మీ పత్రిక ద్వారా కృతజ్ఞతాంజలి.

మీ యీ పత్రికకు (మార్చి'13 'రచన'కి) 'కౌముది స్పెషల్' అని పేరుపెట్టే బాగుండేది.

*- సోమంచి వినయభూషణరావు (విశాఖపట్నం)*

ప్రతినెలా 'రచన' నేను చదువుతాను. అమిత సంతృప్తినిచ్చే పత్రిక ఇది.

మార్చి 2013 సంచికలో కె. వరలక్ష్మిగారు వ్రాసిన 'ప్రహేళిక' కథలో ఒక చిన్న పొరపాటు గమనించాను. ఆరంభ వాక్యాలలో "వసంత పూర్ణిమ ముందు రోజు... ఫాల్గుణ బహుళ చతుర్దశి ...." అని వ్రాయబడింది. అది 'శుక్ల చతుర్దశి' అని వుండాలి. గమనించగలరు.

*- అత్తలూరి గంగాధరరావు (హైదరాబాదు)*

ఆణిముత్యాల వంటి కథలు ప్రచురించడం 'రచన' గొప్పదనం. ఈ విషయం చర్విత చరణం కావచ్చు. ఇది అందరికీ తెలిసిన సాధారణ విషయమే!...

కానీ...

ఈ మధ్య ప్రచురిస్తున్న 'చంద్ర'గారి కార్టూనులు 'సూపర్ డూపర్' అని చెప్పాలి. ఎంత ధైర్యంగా రాజకీయ నాయకుల్ని విమర్శల ద్వారా చురుక్కుమనిపిస్తున్న వారి చమక్కు అద్భుతం! వారికి మా అభినందనలు!

*- టి. యస్. కళాధర్ (గుంతకల్లు)*

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) - నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. మార్చి, 2013 'రచన'లో ప్రచురింపబడిన -* **తీగలాగితే : సింహగిరి ; డబ్బుతో కొనలేనిది : మాధవ్ దుర్భా** *- కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు త్వరలో పంపడం జరుగుతుంది.*

*- సంపాదకుడు*

# నన్నూ ఆదుకున్న వారిని నేను మరిచిపోను

ప్రత్యేక రచన



## రంగనాయకమ్మ



నేను, 42 ఏళ్ళ కిందట విశాఖలో, నా సంసార కూపం నించి బైట పడ్డప్పుడు, ఆ ఊళ్ళోనే కృష్ణా బాయి గారి ఇల్లు నాకు ఆశ్రయం ఇచ్చింది. ఆ ఇంట్లో, కృష్ణగారు, వేణు గోపాలరావుగారు భార్యాభర్తలు. వాళ్ళ పిల్లలు నళినీ, పద్మినీ. విజయా, మాలినీ ప్రకాష్ గారు, భార్యాభర్తలు. వాళ్ళ పిల్లలు, నవతా, మమతా. వాళ్ళ స్నేహితులు. ఒకే ఇల్లు, ఒకే వంట. ఆ ఇల్లు, కొంత కాలం నాకు ఆశ్రయం. ఆ విషయాన్నే ఇక్కడ రాశాను.
రంగనాయకమ్మ

**మొక్క** నించీ మోడు దాకా, చీమ నించీ మనిషి దాకా, అన్నీ అందరూ, ప్రకృతి సూత్రాలకు బద్ధులే. వెళ్ళిపోయిన ఆప్తుల్ని, ఇంకా వున్న మనం తలుచుకుంటాం. రేపు వెళ్ళిపోయిన మనల్ని, ఇంకా వున్న మన ఆప్తులు తలుచుకుంటారు.

కృష్ణాబాయి గారి ఇల్లూ, ఆ ఇంట్లో మనుషులూ, నా జీవితంలో ఒక భాగం. చాలా అకస్మాత్తుగా, అప్రయత్నంగా, ప్రారంభమైన భాగం అది.

ఆ ఇంట్లోకి ప్రవేశించినప్పుడు, నేను, 2, 3 రోజులతో ఆ వూళ్ళో నా కోర్టు కేసు పని అయిపోతుందనుకున్నాను. కేసు కాయితం కోర్టులో పడేసి, హైదరాబాదులో భద్రం గారింటికి వెళ్ళిపోతా ననుకున్నాను. కానీ కృష్ణగారింట్లోనే నా పిల్లల్ని నేను రహస్యంగా కలుసుకునే అవకాశం వుండడం వల్ల, అక్కణ్ణించి కదలడం నాకు ఇష్టం అవలేదు. అక్కడ దాదాపు పది నెలలు వున్నానంటే, అప్పటి కన్నా ఇప్పుడు నాకు ఎక్కువ ఆశ్చర్యం. ఎందుకంటే, చిన్నతనం నించీ నాకు తెలిసి వున్నది, చుట్టాలు వస్తే, 2, 3 రోజుల కన్నా ఎక్కువగా వుండరు. నాలుగు రోజులు దాటి వున్నారంటే, ఇల్లంతా జాతరో, సత్రవో అయిపోయి నట్టుగా వుంటుంది. వాళ్ళు వెళ్ళాకే ఇంట్లో మనుషు లకు విశ్రాంతి. ఇంటికి వచ్చేది, దగ్గిర బంధువు లైనా, వాళ్ళు కూడా నాలుగు రోజుల కన్నా ఎక్కువ వుండరు. స్నేహితులు వస్తే, వచ్చిన వాళ్ళకీ, ఇంటి వాళ్ళకీ కూడా ఎక్కువ సంతోషంగా వుంటుంది గానీ, వాళ్ళయినా రెండు రోజులు దాటి వుండరు. అలాంటి సంగతులే తెలుసు నాకు.

నేను, ముక్కూ మొహం తెలీని వాళ్ళింట్లో నెలల తరబడీ వుండాలనీ, వుంటాననీ, ఎలా అనుకుం టాను? కానీ, అప్పటి నా అవసరం వల్ల అలా జరిగింది. నా అవసరం సరే, నన్ను అన్ని నెలలు భరించిన వాళ్ళ అవసరం ఏమిటి? వాళ్ళు, సంఘ సేవలకు అలవాటు పడి వున్న మనుషులు. అక్కడికి వచ్చే మిగతా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# బీనాదేవీయం



బీనాదేవి

Author's Contact :
Plot No. 11 ; Syndicate Bank Colony ; West Maredpally ; Secunderabad - 500 026
Phone : + 9959022881

*(గత సంచిక తరువాయి)*

**మా** నాన్న తండ్రి శ్రీరంగం వెంకట జోగి. ఆయన, నాని పంతులుగారు మంచి ఫ్రెండ్స్. కాని ఇద్దరికీ ఎందులోనూ పోలిక లేదు.

ఆయన బ్రిటిష్ టైములో ఎస్.ఐ.

మా అమ్మమ్మ భాషలో చెయ్యెత్తు మనిషి.

భారీ పెర్సనాలిటీ.

ఈ తాతగారి సంగతులన్నీ మా మేనత్త చెప్పేది.

శ్రీరంగం వారి ఇలవేల్పు బాలా త్రిపుర సుందరి.

మొదట పుట్టిన ఆడపిల్లకి ఆ పేరే పెట్టాలి.

మా మేనత్త పేరూ అదే!

అయితే నా తరవాత తరం నుండి ఆ ఆచారం పోయింది.

ఎవరికి తోచిన పేరు వాళ్లు పెట్టుకుంటున్నారు.

ఆవిడ్ని నేను 'మామ్మక్క' అని పిల్చేదాన్ని.

ఇద్దరం వయసు తేడా ఉన్న కవలల్లా ఉండేవాళ్లం.

రూపులోనే కాదు. మాట, గుణం – అన్నీ కార్బన్ కాపీ. ఓసారి ఆవిడ విశాఖ పట్నంలో ఏదో షాపులో ఉంటే ఎవరో వచ్చి, "బీనాదేవిగారూ! ఎప్పుడొచ్చారు?" అని పలకరించేరుట. దానికావిడ నవ్వి, "మీరనుకున్నది నేను కాదు. నా మేనకోడలు. గుంటూర్లోనే ఉంది" అంది.

మా తాతగారి గురించి ఆవిడ మాటల్లోనే చెప్తాను.

"తల్లీ! (నన్ను మా తాతగారింట్లో 'తల్లీ' అని పిల్చేవారు) మీ నాన్న పుట్టినప్పుడు తాతగారు నర్సీపట్నంలో ఉండేవారు.

అప్పుడే అల్లూరి సీతారామరాజు తిరుగుబాటు.

అతను చింతపల్లి అడవుల్లో ఉన్నాడని తెలిసింది. ఏవుందీ! అతన్ని పట్టుకోమని తాతగారికి అధికార్ల ఆర్డరు.

ఆ రోజుల్లో జీపులు వగైరాలేం లేవు.

జమాబందీకి వెళ్లాలంటే గుర్రాల మీద వెళ్లేవారు.

*('కన్యాశుల్కం'లో రామప్పంతులు 'గుర్రాన్ని రెడీ చెయ్యమను' అంటాడు)*

సీతారామరాజుని పట్టుకోవడం అంటే మాటలా? మందీ, మార్బలంతో గుర్రాల మీద చింతపల్లి అడవుల్లోకి వెళ్లేరు.

మధ్యలోనే సీతారామరాజు ఎదురొచ్చి, "రండి పంతులుగారూ! మీరొస్తున్నారని నాకు తెలుసు" అని ఆహ్వానించి నులక మంచం వేసి, కూర్చోపెట్టేడు.

తినడానికి ఏవో పెట్టేడు.

ఇద్దరూ హాయిగా కబుర్లు చెప్పుకున్నారు.

తరవాత తాతగారు, "నేను నిన్ను పట్టుకొనడానికి రాలేదు రాజూ! నిన్ను కలుసుకొని దణ్ణం పెట్టి పోదామని వచ్చేను" అన్నారు.

అందుకతను నవ్వి, "మీరు పెద్దవారు, నాకుదణ్ణంపెట్ట

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఆకాశవాణిలో నా అనుభవాలు

*(గత సంచిక తరువాయి)*

'తొలిజల్లు', 'పొగమంచు', 'కథ అడ్డం తిరిగింది', 'వెర్రి కుదిరింది', 'విషాదాంతం' – ఇవన్నీ నేను వివిధ భారతిలో వున్న రోజుల్లో రేడియో కోసం రాసిన నాటికలు. వీటిలో చివరిది మినహా మిగతావన్నీ సీరియల్ నాటికలు. కొన్ని నాలుగు వారాలు, మరికొన్ని ఆరు వారాల సీరియల్స్. అయితే ఇవన్నీ వివిధ భారతి కోసం రాసినవి కావు; హైదరాబాద్ – ఎ కేంద్రానికి రాసినవే. సాయంత్రం పూట గ్రామస్తుల కార్యక్రమాల్లో భాగంగా ప్రసారమైన ఈ నాటికలకి గ్రామీణ నేపథ్యాన్నే ఎంచుకున్నాను. పాత్రలు కూడా చాలమటుకు పల్లెటూరి మనుషులే! కీ॥ శే॥ ఎన్.వి.ఎస్. ప్రసాదరావుగారు అప్పట్లో గ్రామీణ కార్యక్రమాల విభాగానికి ప్రొడ్యూసర్‌గా వుండేవారు. ఇవన్నీ ఆయన కోరిక మేరకు రాసినవే.

సి.బి.యస్.లో కొత్తగా చేరి నాకు స్నేహితులైన ఇందిరా బెనర్జీ; జ్యోత్స్న; సీతాదేవి; రాజగోపాల్ వంటి ఎనౌన్సర్లందరికీ ఈ నాటకాల్లో వేషాలిచ్చి, నటింపజేశాను. స్క్రిప్టు రాసే దశలోనే వీళ్ళలో ఎవరు ఏ పాత్రకి పనికొస్తారన్న అంశాన్ని దృష్టిలో వుంచుకుని, ఇలా వుంటే వాళ్ళు బాగా చెయ్యగలరన్న రీతిలో ఆ పాత్రల్ని మలిచేవాణ్ణి. నిజానికిది మంచి పద్ధతి కాదు.

పాత్రధారుల్ని దృష్టిలో వుంచుకుని నిర్మించే పాత్రలు అంత సహజంగానూ సజీవంగానూ ఉండవు. ఈ విధమైన లోపం జరిగినా, ఆ లోపం మరీ కొట్టొచ్చినట్టు కనబడకుండా రచయితగా, ప్రయోక్తగా నాకు తెలిసిన ట్రిక్కులన్నీ, టెక్నిక్‌లన్నీ ప్రయోగించేవాడిని.

లోగడ ఒక సందర్భంలో చెప్పాను. రేడియో కోసం నేను చేసిన రచనలన్నీ చివరి నిమిషంలో రాసినవే (రేడియో కోసమే కాదు – పత్రికలకి రాసినవీ అంతే). అది నా అలవాటు. అదే నా బలహీనత. అంత ఆలస్యంగానూ ఆఖరు నిమిషంలోనూ రాయడం వల్ల ఆ రచనలు నేననుకున్న పద్ధతిలో, నేనాశించినంత పటిష్టంగా రాకుండా పోయిన సందర్భాలూ ఉన్నాయి. అయినా ఆ అలవాటు మార్చుకోలేకపోయాను. ఏ విభాగం కోసం రాసినా, ప్రొడ్యూసర్ ఎవరైనా, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ ఎవరైనా – నేను రాసిన నాటకాలన్నీ నేనే ప్రొడ్యూస్ చేసేవాణ్ణి. ఒకటి రెండు సందర్భాల్లో తప్ప నా రేడియో నాటకాలన్నిటికీ నేనే ప్రొడ్యూసర్ని; నేనే డైరెక్టర్ని; నేనే ప్రధాన పాత్రధారిని.

అయితే నాటకాలు చివరి నిమిషంలో రాయటం వల్ల వాటిని ప్రొడ్యూస్ చెయ్యటంలో నేనెదుర్కొనే ప్రధాన సమస్య ఏమిటంటే, వాటిలో నటించడానికవసరమైన ఆర్టిస్టుల్ని – అంటే బయటి ఆర్టిస్టుల్ని బుక్ చేసుకునే వ్యవధి లేకపోవడం. ఇవ్వాళో రేపో ప్రసారం అన్నప్పుడు మాత్రమే రాసేవాణ్ణి గనక, ఆర్టిస్టుల్ని ఫోన్ చేసి పిలిపించుకునే అవకాశం కూడా వుండేది కాదు. అందువల్ల తప్పనిసరిగా స్టాఫ్ ఆర్టిస్టులతోనే పని జరిపించుకోవలసి వచ్చేది. వివిధ భారతిలో వుండగా రాసిన నాటకాల విషయంలోనూ అదే జరిగింది. అయితే అప్పుడు నేనెంచుకున్న స్టాఫ్ ఆర్టిస్టులంతా కొత్తగా వచ్చిన వాళ్ళు; నాటకాలకు సంబంధించిన పూర్వానుభవం అంతగా లేనివాళ్ళు. నా కొత్త మిత్రుల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోనే కాక, నా నాటకాలకి కొత్త రూపం ఇవ్వాలన్న సంకల్పంతో అలా చేశాను. నా అంచనాలు తప్పలేదు.

❖ ❖ ❖

సినిమా పాటల ఆధారంగా రూపొందించిన పలు రకాల

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## పి. వెంకట్రామయ్య

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.





బాపుగారు
సంపూర్ణంగా
అక్షరాభిషేకం
చేసిన

రమణగారి
ఏకైక
రచన
ఈ

శృంగార శాఖా చంక్రమణం

తొలిసారి

రచన ఇంటింటి పత్రిక

జన్మదిన ప్రతిష్ఠాత్మక ప్రత్యేక
సంచిక (ఫిబ్రవరి, 2000) లో
ప్రచురితం!



దంపతులైన ప్రతి ఒక్కరూ ముళ్లపూడి వెంకట రమణగారి ఈ 'శృంగార శాఖా చంక్రమణం' చదివి, ఆస్వాదించి అమందానంద కందళిత హృదయారవిందులై ఇతర దంపతులచేత కూడా చదివించి తీరాల్సిన రమణీయ రచన ఇది! అందుకే ఈ పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు - కొనాలి - ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి! 10 కాపీలూ ₹500/-లకే లభ్యం! ఎమ్.ఒ./మల్టీసిటీ చెక్/డి.డి. ద్వారా ₹500/- పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. వి.పి.పి పద్ధతి లేదు!

Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "HYDERABAD"
and sent to : Vahini Book Trust, 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044